ఉత్తమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన శివప్ప

సిద్దిపేట రూరల్, నవంబరు 15, ప్రభాతవార్త: మహారాష్ట్ర ఎన్నికల్లో భాగంగా ముఖేడ్ నియోజక వర్గ పరిధిలో పాల్గొన్న టిపిసిసి మాజీ అధ్యక్షుడు, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సిద్దిపేటకు చెందిన మున్సిపల్ మాజీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా ముఖేడ్ నియోజకవర్గ రాజకీయ పరిస్థితిని అడిగి తెలుసుకున్నట్లు శివప్ప తెలిపారు. ముఖేడ్ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తారని ఉత్తమ్‌కు వివరించినట్లు శివప్ప వివరించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

నర్సాపూర్‌లో ఘనంగా లక్ష దీపారాధన

నర్సాపూర్ నవంబరు 15, ప్రభాతవార్త: కార్తీక మాస పౌర్ణమీ ని పురస్కరించుకొని నర్సాపూర్ పట్టణఫంలో కార్తీక దీకాంతులలో లక్షదీపారాధన కార్యక్రమాలను పట్టణ మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈమేరకు నర్సాపూర్ మండల పరిదిలోని రుస్తుంపేట గ్రామంలోగల ఆత్మానందా శ్రమంలో శ్రీ రాజయోగి వెంకటస్వామి మహారాజ్ అధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు లక్ష దీపారాధన కార్యక్రామన్ని నిర్వహించారు. అంతేగాక నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ హనుమాన్ ఆలయంలో లక్ష దీపారాదనతోపాటు ఆకాష దీపాన్ని వెలింగించారు. అంతేగాక నర్సాపూర్‌లోని శివాలయంలో, ఆదిలక్ష్మినారాయణాస్వామి ఆలయంలో, సాయిబాబమందిరంలో ,నర్సాపూర్ హైద్రాబాద్ ప్రదాన రోడ్డులోని శ్రీ మరకత మల్లిఖార్జునస్వామి ఆలయంలో లక్ష దీపారాధన కార్యక్రమంలో మహిళలు దీపాలను వెలిగించి ఎంతో భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో వేభవోపేతంగా నిర్వహించారు. ఈ మేరకు కార్తీక మాసం పౌర్ణమీ వేడుకల్లోబాగంగా లక్షదీపారాదన కార్యక్రమాలను మహిళలు, భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి పెట్టుబడిదారులు

-విధానాల అమలులో బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒక్కటే

-టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్‌కుమార్

మెదక్ మున్సిపాలిటీ, నవంబరు 15 ప్రభాతవార్త: డబ్బు మూటలు పట్టుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పెట్టుబడిదారులు వస్తున్నారని, ఉపాధ్యాయులు అందరూ అప్రమత్తంగా ఉండి హక్కుల కోసం పోరాడే అభ్యర్థులను ఎన్నుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్‌కుమార్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కరీంనగర్ నియోజకవర్గ టీచర్స్ అభ్యర్థిగా తనను రాష్ట్ర కమిటీ ప్రకటించిందన్నారు. విధానాల అమలులో బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒక్కటే అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని టీఎన్‌జీవో భవన్‌లో జరిగిన టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. టీపీటీఎఫ్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. విద్యావ్యవస్థలో ప్రక్షాళన జరగాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం పూర్తిగా విద్యా వ్యతిరేక విధానాలు అవలంభించిందని, ప్రస్తుత సర్కార్ అదే దారిలో వెళ్తుందన్నారు. రాబోయేది ఉద్యమాల కాలమని, మార్చి తర్వాత మహా ఉద్యమం చేపట్టనున్నట్లు స్పష్టంచేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అయన డిమాండ్ చేశారు. అందరికీ విద్య, వైద్యం అందించడం ప్రభుత్వాల బాధ్యత, కానీ ప్రభుత్వాలు తమ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించడం లేదని విమర్శించారు. తెలంగాణలో 4 శాతం మంది విద్యార్థులకు మాత్రమే నాణ్యమైన విద్య అందుతుందని, మిగితా విద్యార్థుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. బడ్జెట్‌లో ఉద్యోగస్తుల వాటా ఎంతో చెప్పడం లేదన్నారు. స్థానికతను ప్రతిబింభించేలా 317 జీవోను సవరించాలని అయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన విద్యా కమిషన్ ఇంకా పని ప్రారంభించలేదన్నారు. విద్య కొందరికోసం కాదు.. అందరి కోసం ఉండేలా కమీషన్ నిర్ణయాలు ఉండాలని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఫ్రీల్ పబ్లిక్ స్కూల్స్ తరహాలో ఉండాలన్నారు. ఫైరవీ కారుల చుట్టే ఆర్థిక శాఖ పని చేస్తుందని, వరుస క్రమంలో బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు, పీఆర్సీ, జీపీఎఫ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక, పూర్వ ప్రాథమిక స్థాయి విద్యను అంగన్వాడీలకులకు అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమాలను అణచివేసేలా ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. నిర్మల్ జిల్లాలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుపై రైతుల ఉద్యమానికి మద్ధతు పలికిన ఫెడరేషన్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు విజయ్‌ను సస్పెండ్ చేయడం ఇందుకు నిదర్శనమన్నారు. సామాజిక స్పృహతో రైతులకు వెన్ను దన్నుగా నిలిచిన విజయ్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని అయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు అవసరమన్నారు. అన్ని సంఘాలను కలుపుకొని భవిష్యత్‌లో ఐక్య పోరాటాలు చేయాలని అయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీపీటీఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంగయ్య, వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధర్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు కొంగోటి యాదగిరి, సంగీత, మధుసూదన్‌రెడ్డి, జిల్లా నాయకులు యాదగిరి, గోపాల్ నాయక్, రాజేంద్ర ప్రసాద్, రాజయ్య, సురేందర్, నాగరాజు, పీర్ సింగ్, నజీర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రగ్బీ రాష్ట్ర జట్టుకు ఎంపికైన మండల వాసి

చిన్నశంకరంపేట, నవంబరు 15,ప్రభాతవార్త: మండల పరిధి ఖాజాపూర్ గ్రామానికి చెందిన విష్ణు శ్రీ చరణ్ తూప్రాన్ పరిధి అల్లాపూర్ గురుకులంలో పదోతరగతి చదువుతున్నాడు. విద్యార్థి సభ్యుడిగా ఉన్న మెదక్ జట్టు ఇటీవల మల్కాజ్‌గిరిలతో రగ్బీ పోటీల్లో తృతియ స్థానం పొందింది. విష్ణు సత్తా చాటడంతో రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసినట్లు ప్రిన్సిపల్ మురళి తెలిపారు. గతంలో అండర్-14 జట్టులో రాష్ట్ర స్థాయిలో పాల్గొన్నారు. కాగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విష్ణు శ్రీ ఛరణ్‌ను గ్రామస్తులు అభినందించారు.

వనదుర్గమ్మను దర్శించుకున్న అదనపు కలెక్టర్ నగేష్

వనదుర్గామాతను దర్శించుకుంటున్న అదనపు కలెక్టర్ నగేష్

పాపన్నపేట, నవంబరు 15, ప్రభాతవార్త: ఏడుపాయల వనదుర్గా భవాని మాతను కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం అదనపు కలెక్టర్ నగేష్ ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న నగేష్‌ను ఆలయ మర్యాదలతో ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా నగేష్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నగేష్‌కు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేమగా, ఆలయ ఈఓ చంద్రశేఖర్ శాలువాతో సత్కరించారు.

హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

నర్సాపూర్, నవంబరు 15, ప్రభాతవార్త: కార్తీక మాస పౌర్ణమిని పురస్కరించుకొని నర్సాపూర్ బస్టాండ్ హనుమాన్ ఆలయంలో శ్రీప్రసన్నాంజనేయాస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. పూజలు వేద పండితులు, పూజారి హరిప్రసాద్‌శర్మ వేద మంత్రోచ్చరణల మధ్య భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో ఘనంగా జరిపారు. పూజలో భాగంగా ముందుగా నవగ్రహ పూజ, గణపతి పూజ, శివపూజ, శ్రీప్రసన్నాంజనేయస్వామికి అభిషేకం, పంచామృతాబిషేకం, సింధూర లేపనం, హారతీ, భజన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కుమ్మరి సంజీవ్, కుమ్మరి జ్ఞానేశ్వర్, సదానందం, గొల్ల సత్తయ్యయాదవ్, రేగన్‌నాయుడు, పాముల రమేశ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

- దేశానికి దిక్సూచి సమగ్ర కుటుంబ సర్వే
- 35 శాతం పూర్తయిన సర్వే
- సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి
- ఆటంకం కలిగిస్తే చర్యలు
- మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: గ్రంథాలయాలు మంచి జ్ఞానాన్ని అందిస్తాయని.. పోటీ పరీక్షలకు గ్రంథాలయాలు వేదికలు అవుతున్నాయని రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం జరుగుతుందన్నారు. గ్రూప్-1 ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. 11 నెలలో 45 వేల ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందన్నారు. సమయం చాలా విలువైందని సమయాన్ని వృధాచేస్తే నష్టపోతారని చెప్పారు. సిద్దిపేట గ్రంథాలయానికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. గ్రంథాలయాలను విద్యార్థులు, నిరుద్యోగులు, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నెహ్రూను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశానికి నెహ్రూ గట్టి పునాది వేశారని, దాంతోనే నేడు దేశం అభివృద్ధిలో పయాణిస్తుందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కులగణన సర్వే 35 శాతం పూర్తయిందని.. సర్వేతో ఒక్క పథకం కూడా పొదన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయడానికి సర్వే ఎంతో మేలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర కులగణన సర్వే దేశానికి దిక్సూచిగా మారుతుందని వివరించారు. ప్రజలను చైతన్యం చేసి సర్వేను విజయవంతం చేయాలని ఎలాంటి అపోహలు పెట్టుకొవద్దన్నారు. సర్వేకు ఆటంకం కలిగిస్తే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ కెడం లింగామూర్తి మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. జిల్లాలోని గ్రంథాలయాలలో నెలకొన్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ సదానందం, తహసీల్దార్ సలీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజల హరికృష్ణ, ఎం.డి.ఇమామ్(అత్తు), శ్రీనివాస్ గౌడ్, డా॥సూర్యచంద్రవర్మ, బొమ్మల యాదగిరి, సాకి అనంద్, కలీం, గయాజుద్దీన్,గ్రంథాలయ సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా సమగ్ర కుటుంబ సర్వే

- ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ రూరల్, నవంబరు 15 ప్రభాతవార్త: సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. శుక్రవారం మెదక్ మండలం రాజ్‌పల్లి గ్రామంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాల నమోదును, కోమటూరులో ధాన్యం సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సమగ్ర కుటుంబ సర్వే ఫారంను నింపే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఫారంను తప్పులు లేకుండా నమోదు చేయాలని అన్నారు. సర్వే లక్ష్యాలు నెరవేర్చే బాధ్యత ఎన్యుమరేటర్లదే అని చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎన్యూమరేటర్లు సర్వేలో క్వాలిటీతో పాటు క్వాంటిటీని కూడా ఫోకస్ చేసుకుంటూ ఇంకా జరుగబోయే రోజుల్లో కూడా ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలన్నారు. సర్వేకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని బ్లాక్‌లలో ఎన్యుమరేటర్లద్వారా సర్వే ప్రక్రియ కొనసాగించాలన్నారు. ప్రజలు సరైన సమాచారాన్ని ఇచ్చి సర్వే సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. మెదక్ మండలం కోమటూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు, ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు ధాన్యం విక్రయాల్లో నాణ్యతను పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. రైతులకు మద్ధతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయాలు చేయొద్దని తెలిపారు.

అనంతరం మెదక్ పట్టణంలోని చాముండేశ్వరి రైస్ మిల్లులో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం లోడింగ్, అన్‌లోడింగ్‌ను త్వరగా చేయాలని, రైతులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లు యజమానులు రైతులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజలు సర్వేపై అపోహలు పెట్టుకోవద్దు

రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కొండపాక, నవంబరు 15, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ కుల గణన సర్వేపై ప్రజలు అపోహలు పెట్టుకోవద్దని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని దుద్దెడ గ్రామంలోని 9వ వార్డు పంజర్ల కవిత నివాసంలో జరుగుతున్న సర్వేను మంత్రి సందర్శించి పరిశీలించారు.

అనంతరం మాట్లాడుతూ నిర్వహిస్తున్న ఈ సర్వేలో ఎక్కడా ఇబ్బందులు లేవని ప్రజలు తమ సమాచారాన్ని స్వచ్ఛందంగా అధికారులకు వివరిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికి 35శాతం వరకు సర్వే పూర్తయిందన్నారు. ఈ సర్వేలు బ్యాంక్ అకౌంట్,డాక్యుమెంట్లు లాంటివి అడగడం లేమని,కులం చెప్పెందుకు ఇష్టం లేకుంటే 999 అప్షన్ ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ శ్రేణులు తదితరులు ఉన్నారు.

సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించాలి

- ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

చౌటకూరులో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

చౌటకూరు, నవంబరు 15, ప్రభాతవార్త: సమగ్ర కుటుంబ సభ్యుల సర్వేను జిల్లాలో సమస్యలు రాకుండా సజావుగా సాగుతోందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మండల కేంద్రమైన చౌటకూరుతో పాటు కోర్పోలు గ్రామాలను శుక్రవారం కలెక్టర్ సందర్శించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్దేశించిన ఫార్మెట్‌లో తప్పులు దొర్లకుండా వివరాలను నమోదు చేయాలని ఎన్యూమరేటర్లకు సూచించారు. సర్వే సజావుగా సాగేందుకు ప్రజలు సహకరించాలని సూచించారు. సర్వేతో ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులపై అవగాహన ఏర్పడుతుందన్నారు. సంక్షేమ పథకాల రూపకల్పనలో గణనీయమైన మార్పులు చేసేందుకు అవకాశం దక్కుతుందన్నారు. జిల్లాలో 4.10 లక్షల నివాస గృహాలకు 3400 మంది ఎన్యూమరేషన్ బ్లాకులుగా విభజించి సర్వేను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఆర్‌డిఓలు, తహసీల్దార్‌లు, ఎంపిడిఓలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. నమోదు చేసిన సర్వే వివరాలను డేటా ఎంట్రీ ఆపరేటర్లతో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదుచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని నిర్వాహకులకు సూచించారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. రైతులకు సకాలంలో బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సన్న, దొడ్డు ధాన్యం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161జాతీయ రహదరి సర్వీసురోడ్డుపై ఆరబెట్టిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టవద్దని రైతులకు కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలరాజు, తహసీల్దార్ మన్నె కిరణ్ కుమార్, ఎంపిఈఓ శ్రీకాంత్, ఏఈఓ ప్రవీణ, పంచాయితీ కార్యదర్శులు మల్లేశం, సందీప్‌గౌడ్, డిసిఎంఎస్ సూపర్‌వైజర్ వంశీ పాల్గొన్నారు.


సర్వే అధికారులకు వినతిపత్రం అందిస్తున్న తండావాసులు

కుల గణన సర్వేను బహిష్కరించిన తండా వాసులు

అక్కన్నపేట, నవంబరు 15, ప్రభాతవార్త : గౌరవెల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులైన కూర్‌నాయక్‌తండా పరిధిలోని శ్రీరాంసాగర్ తండాకు చెందిన వాసులు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే(కులగణన)ను బహిష్కరించారు.ఈ సందర్భంగా సర్వేకు వచ్చిన అధికారులకు వారి వివరాలు చెప్పకుండా నిరసన తెలిపారు.అనంతరం మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టులో తమ భూములు కోల్పోయిన వారికి మిగులు భూముల పట్టాలు,వారి ఇండ్లకు నంబర్లు కేటాయించే వరకు సర్వేకు సహకరించేదిలేదని స్పష్టం చేశారు.విషయం తెలుసుకున్న తహసీల్దార్, ఎంపిడివో, సిడిపివోలు వచ్చి సమస్యను ప్రభుత్వం దృస్టికి తీసుకెళ్తామని చెప్పినా సర్వేకు సహకరించకుండా వారి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. సర్వే బహిష్కరించినవారిలో కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు అజ్మీర అనిల్,భూక్య సంపత్, రమేష్, కనుకనాయక్, తిరుపతినాయక్, రాజునాయక్, రెడ్డినాయక్, హరినాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

షోలాపూర్ ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటిరెడ్డి

షోలాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

జహీరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త: మహారాష్ట్ర షోలాపూర్‌లో కొనసాగుతున్న ఎన్నికల ప్రచారంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొని కాంగ్రెస్ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ హోంశాఖ మంత్రి సుశీల్ కుమార్ షిండే, ప్రీనిత్‌షిండేలతో కలిసి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రచారం చేశారు. ప్రచారంలో మంత్రితోపాటు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్‌రెడ్డి, తెలంగాణ సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డిలు పాల్గొని షీలాపూర్ సిటీ సెంట్రల్ భారత జాతీయ కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి చేతన్ పండిట్ నరోటేకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జహీరాబాద్ సిడిసి చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయొద్దు

మెదక్ జిల్లా ఎస్‌పి ఉదయ్‌కుమార్‌రెడ్డి

రైతులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి

కొల్చారం, నవంబరు 15 ప్రభాతవార్త: కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ 15 రోజుల్లో పూర్తయ్యేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని, ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయొద్దని మెదక్‌జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు.శుక్రవారం కొల్చారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి సందర్శించి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ మియా, పోలీసు సిబ్బంది, రైతులు నెల్లి రాజు తదితరులు ఉన్నారు.

వనదుర్గా మాతను దర్శించుకున్న ఎస్పీ..

పాపన్నపేట, నవంబరు 15, ప్రభాతవార్త:

ఏడుపాయల వనదుర్గా భవాని మాతను జిల్లా ఎస్‌పి ఉదయ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుక్కు ఉదయ్‌కుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎస్‌పి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎస్‌పి కుటుంబ సభ్యులను ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు.

వీధి కుక్కల దాడి.. 16 మేకలు మృతి

కంగ్టి, అక్టోబరు 15 ప్రభాతవార్త: వీధి కుక్కల దాడిలో మేకలు మృతి చెందిన సంఘటన కంగినమండలంలో జరిగింది. కంగ్టి మండలంలోని దెగుల్‌వాడీ గ్రామానికి చెందిన ఉప్పరి రామ్‌చందర్ మేకలు పెంచుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. వారికి 22 మేకలు ఉన్నాయి. శుక్రవారం వీధి కుక్కల దాడిలో 16 మేకలు చనిపోయాయి. రామ్‌చందర్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

మృతి చెందిన మేకలు

Main-II(MDK)FFF:Main-II(MDK)FFF.qxd 11/15/2024 10:06 AM Page 1

లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మల్లన్న సన్నిధిలో ఘనంగా లక్ష దీపోత్సవం

కొమురవెల్లి, నవంబరు 15,ప్రభాతవార్త : మండల శ్రీ కొమురవెల్లి మల్లికార్జునస్వామి సన్నిధిలో కార్తీక పౌర్ణమి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయం ఆవరణలో లక్షదీపో ఉత్సవ కార్యక్రమాన్ని ఆలయ అధికారులు, అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో ఆలయ ఈఓ బాలాజీ, ఏఈవో బుద్ధి శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, అలయ సిబ్బంది, అర్చకులు, వేద పాఠశాల విద్యార్థులు, ఒగ్గు పూజారులు,గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన నగేష్ శెట్కార్

నారాయణఖేడ్ టౌన్, నవంబరు 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని ర్యాకల్ గ్రామానికి చెందిన నర్సమ్మ ఆనారోగ్యానికి గురవడంతో మెరుగైన చికిత్స అందుకునేందుకు ఉమ్మడి జిల్లా ప్రణాళికాసంఘం మాజీ సభ్యులు నగేష్ కుమార్ శెట్కార్ శుక్రవారం 24వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, నాయకులు మాణిక్యం చారి, నర్సింలు, గుత్తి రమేష్, దుర్గయ్య, విఠల్‌గొండ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం దక్కించుకున్న రాజ్‌కుమార్

నారాయణఖేడ్ టౌన్, నవంబరు 15, ప్రభాతవార్త: నారాయణఖేడ్ జంట నగరమైన మంగళ్‌పేట్‌కు చెందిన రాజ్‌కుమార్ గ్రూప్-4 పరీక్షలు రాసి మెజార్టీ మార్కులు సాధించి ఉద్యోగం దక్కించుకున్నారు. రాజ్‌కుమార్‌కు వాణిజ్యపన్నుల విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. తమ కుటుంబ నుంచి మొదటి సారి ప్రభుత్వ ఉద్యోగం పొందడం ఆనందంగా ఉందని రాజ్‌కుమార్ ఆనందం వ్యక్తం చేశారు.

పిప్రివాసికి ప్రభుత్వ ఉద్యోగం

నారాయణఖేడ్ టౌన్, నవంబరు 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని పిప్రి గ్రామానికి చెందిన ధనరాజ్ గ్రూప్-4 పరీక్షలు రాసి ప్రభుత్వ ఉద్యోగం పొందాడు. మున్సిపల్ వార్డు అధికారిగా ఉద్యోగం అందిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగం దక్కడం పట్ల ధన్‌రాజ్ సంతోషం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పాపన్నపేట, నవంబరు 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని కొత్తపల్లి, గాంధారిపల్లి, పొడ్చన్‌పల్లి, నాగ్సాన్‌పల్లి గ్రామాల్లోని విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలోని ఆయా గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నర్సింహులు తెలిపారు. పొడ్చన్‌పల్లి 33కెవి ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, అందుకు వినియోగదారులు విద్యుత్ అధికారులకు తమ వంతు సహకరించాలని నర్సింహులు సూచించారు.

శాంతమ్మ గుడివద్ద అన్నదానం

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబరు 15, ప్రభాతవార్త: కార్తీకపౌర్ణమి సందర్భంగా రామాయంపేట పట్టణంలోని దుర్గమ్మ బస్తీలో ఉన్న శాంతమ్మగుడి వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బస్తీకి చెందిన పోచమ్మల చంద్రకళ, పోచయ్యలు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టగా, స్థానిక కౌన్సిలర్ దేవుని జయ, రాజు, బాసం గంగాధర్, పుట్టి నర్సింలు, బసన్నపల్లి మల్లేశం, పోచమ్మల మహేష్‌లు సహకరించినట్లుగా వారు తెలిపారు. రామాయంపేట పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

చిన్నశంకరంపేట, నవంబరు 15, ప్రభాతవార్త: రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధి సూరారం శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, సూరారం గ్రామానికి చెందిన కిషన్ చిన్నశంకరంపేటకు తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా అదే సమయంలో చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన రమేష్ సూరారంకు ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. గ్రామశివారు వద్దకు రాగానే ఇరువురు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ఘట నలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా వారు వచ్చి క్షతగాత్రులను మెదక్ ఆసుపత్రికి తరలించారు.

శంభులింగేశ్వర ఆలయంలో కార్తీక శోభ

అమీన్‌పూర్, నవంబరు 15 ప్రభాతవార్త: అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ భ్రమరాంబ సహిత శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో కార్తీకమాస వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈక్రమం లో శుక్రవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆయా కాలనీల నుండి పెద్ద ఎత్తున భక్తులు తెల్లవారుఝాము నుండే స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. ఆలయం ముందుభాగంలో మహిళలు పెద్ద ఎత్తున కార్తీకపౌర్ణమి దీపాలు వెలిగించారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా దీపాల వెలుగులలో మెరిసి పోయింది. కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆలయంలో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దీపాలను వెలిగిస్తున్న భక్తులు

సమగ్ర కులగణన చైతన్య సదస్సును విజయవంతం చేయాలి

బిసి సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబరు 15, ప్రభాతవార్త : ఈనెల మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వ హించే సమగ్ర కులగణనపై జరిగే చైతన్య సదస్సు ను ఉమ్మడి జిల్లాలోని బీసీ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం కోరారు. శుక్రవారం రామాయంపేటలో ఆయన పలువురు బీసీ సం క్షేమ సంఘం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరగుతున్న కుల గణనలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీలను చైతన్యవంతులను చేయడానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు సమగ్ర కుల గణన చైతన్య సదస్సులు నిర్వహించడం జరుగు తుందన్నారు. అందులో భాగంగా ఈనెల 19న మంగళవారం ఉదయం 11 గంటలకు మెదక్ జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవన్‌లో సమగ్ర కులగణన చైతన్య సదస్సును ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి ఇప్పటి వరకు బీసీ కుల గణన చేపట్టలేదని, బ్రిటీష్ ప్రభుత్వం ఉన్నప్పుడు 1937లో మాత్రమే బీసీల లెక్కలు

మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం

తియ్యడం జరిగిందని గుర్తుచేశారు. అప్పటి నుండి బీసీల లెక్కలు శాస్త్రీయంగా లేకపోవడంతో విద్య, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాల్లో బీసీలు ఎక్కువగా అన్యాయానికి గురవుతూ వస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున రాజకీయ పార్టీలకతీతంగా ఈ సదస్సులో ఉమ్మడి మెదక్ జిల్లాలోని బీసీ నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు పెద్దఎత్తున హాజరై సదస్సును విజయ వంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు పోచమ్మల గణేష్, మెదక్ నియోజకవర్గ ఇంచార్జి సిద్దరాములు, రామాయంపేట పట్టణ అధ్యక్షులు రెడ్డమైన నరేష్, ఉపాధ్యక్షులు పచ్చంటి రాము, ప్రగతి ధర్మారం గ్రామ అధ్యక్షులు శ్రీశైలం, వికలాంగుల సంఘం అధ్యక్షులు కుమ్మరి కుమార్ పాల్గొన్నారు.

మనిషికి మూడో నేత్రం చదువు

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ప్రభాతవార్త,నవంబరు15: మనిషికి చదువు మూడోనేత్రం అంటారు పెద్దలు.. అఅక్షరానికివ మూడోనేత్రంగా వ్యవహరిస్తూ పేదవిద్యార్థులు నాణ్యమైనవిద్యను అభ్యసిం చేందుకు స్వతహాగాకృషి చేస్తున్న స్థానికఎమ్మెల్యే వీర్ల పల్లిశంకర్‌సంకల్పసిద్ధికి పారిశ్రామిక యాజవ మాన్యాలుమేముసైతం అంటూ ముందుకు వస్తున్నారు.

శుక్రవారం నియోజక వర్గంలోని స్వస్తిక్‌మిర్చి పరిశ్రమయాజమాని విజయ్‌కుమార్‌షా రూ.25 లక్షల చెక్కును స్థానిక కాంగ్రెస్ సీనియర్ నేత తాండ్రకాశీనాథ్‌రెడ్డి చేతులమీదుగా కళాశాల నిర్మాణానికి విరాళంగా అందజేయడం విశేషం ధంగాఎస్.బి.పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్‌రూ.5 లక్షలు, ఆగిరుశేఖర్ గుప్త రూ.1.11 లక్షల విరాళాన్ని ఎమ్మెల్యేకు చెక్కుల ద్వారా అంద ఈ సందర్భంగాఎమ్మెల్యేశంకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అద్భుత మైనర్టీ విద్యను అభట్టుకునేలా ప్రభుత్వజూనియర్ కళాశాల భవనాన్ని నిర్మించేందుకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న దాతలమేలు మరిచిపోలేనిదని అన్నారు.

ఎంతోమందివిరాళాలు ఇచ్చి ఈప్రాంతంవిద్యాభి వృద్ధికి దోహదపడుతుండడం రాష్ట్రంలోనే ఒకనూతన ఒరవడికి నాంది పలికిందనిఅన్నారు.

ప్రస్తుతం ఉన్న కళాశాలభవనంశిథిలమైందని, ఎలాంటి సౌకర్యాలు, వసతులులేక విద్యార్థులు ప్రైవేటుకళాశాలల్లో చదవలేక కాలంవెల్లదీ స్తున్నారని, ఒకపూర్వ విద్యార్థి గాతాను మంచి విద్యను అందించేందుకు కళాశాల భవన నిర్మాణానికి శ్రీకారంచుట్టినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా తాండ్రకాశీనాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే శంకర్ ఇరువురు దాతలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి,వేణుగోపాల్‌గౌడ్, జంగ నర్సింహ్మ యాదవ్,కుమార్‌గౌడ్,అంబటి ప్రభాకర్, కొమ్ము కృష్ణ, పాల్గొన్నారు.

దీపారాధనలు, వ్రతాలతో విరాజిల్లిన ఆలయాలు

ఆమనగల్లు, నవంబర్15, ప్రభాతవార్త: కార్తిక పూర్ణమి పురష్కరించుకుని శుక్రవారం శివాలయాలు భక్తులతో కిటకిటాలాడాయి. తెల్లవారుజాము నుండే శైవక్షేత్రాలకు భక్తుల తాకిడి మొదలైంది. శివలింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో దీపాలు వెలిగించి శివనామ స్మరణ చేశారు. కార్తిక దీపారాధన, వ్రతాలు, ప్రత్యేక పూజలతో శివాలయాలు విరజిల్లాయి. దీంతో ఆలయ పరిసరాలు శివ నామ స్మరణ మారుమ్రోగాయి.మండలపరిధిలోని అయ్యసాగరం వీరభద్రస్వామి దేవాలయం,పట్టణంలోని పురాతన శివాలయం,మాడ్గుల రోడ్డులోని ప్రసన్నాంజనేయస్వామిదేవాలయం,అంగడి బజార్ ప్రాంతంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం, అయ్యప్పకొండ సమీపంలోని అంబా భవాని రామలింగేశ్వరస్వామి శివాలయం, మంగళపల్లి, ఆమనగల్లు సరిహద్దులోని శివాలయంతోపాటు వివిధ గ్రామాలలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మహిళలు, పురుషులు, వయోభేదం లేకుండా భక్తులు ఆలయాలకు తరలివచ్చి శివలింగాలను దర్శించుకుని పూజలు చేశారు. కార్తికపూర్ణమి పూజలు తెల్లవారుజాము నుండి రాత్రి వరకు కొన సాగాయి. కార్తిక పూర్ణమి పురష్కరించుకుని ఆలయాల నిర్వహకులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు.

శివాలయంలో దీపారాధన చేస్తున్న భక్తులు

కాగా పురాతన శివాలయంలో రాత్రి సమయంలో అఖండ దీపారాధన చేశారు. పెద్దసంఖ్యలోతరలివచ్చిదీపారాధనను తిలకించినభక్తజనం శివనామ జపంతో పులకించి పోయారు.కార్తిక పూర్ణమి వ్రతాలు కూడా ఆచరించారు.

శ్రీగాయత్రీ మహాక్షేత్రంలో రుద్రాభిషేకం పూజలు

పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ వ్యవస్థాపకులు మూర్తి, మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, యాంసానిశ్రీనివాస్, పలువురు భక్తుల దృశ్యం

శామీర్‌పేట,నవంబరు 15, ప్రభాతవార్త : కార్తీకపౌర్ణమిని పురస్కరించుకునితూంకుంటలోని శ్రీగాయత్రీ మహాక్షేత్రంలో రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు జరిగాయి.శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని శ్రీగాయత్రీమాత మహాక్షేత్రంలో కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని రుద్రాభిషేకంప్రత్యేకపూజలు జరిగాయి. శ్రీమహాశివున్ని భక్తులుప్రత్యేక దర్శించుకుని పూజాకార్యక్రమంలో పాల్గొన ్నారు. చంద్రశేఖర్‌యాదవ్,యాంసానిశ్రీనివాస్, పలువురుభక్తులు పాల్గొన్నారు

చీర్యాల లక్ష్మీనృసింహ్మస్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాలు

చీర్యాలలక్ష్మీనృసింహ్మస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

కీసర,నవంబరు15,ప్రభాతవార్త:భక్తులకొంగుబంగారమైనచీర్యాల లక్ష్మీనృసింహ్మ స్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం భక్తులతో కొలాహలంగా మారింది.శుక్రవారం సెలవు దినం కావడంతో నగరంలోని వివిద ప్రాంతాల నుండి భక్తులు బారీ సంఖ్యలో విచ్చేసి శ్రీలక్ష్మీనృసింహ్మ స్వామిని దర్శించుకున్నారు.అనంతరం చీర్యాల లక్ష్మీనృసింహ్మ స్వామిఆలయంలో నిర్వహించిన సామూహిక సత్యనారాయణ వ్రతాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ,ధర్మకర్త శ్రీ హరిగౌడ్‌లు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేశారు.

జయంతి ఉత్సవంలో పాల్గొన్న కలెక్టర్ క్రాంతి వల్లూరి

గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వ పథకాల అమలు

సంగారెడ్డిబ్యూరో నవంబరు 15, ప్రభాతవార్త: గిరిజనుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వ పథకాలను అమలు పరచాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.శుక్రవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ధర్తీ ఆబ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా గిరిజన గౌరవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జ్యోతి ప్రజ్వలన చేసి, గిరిజనుల సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భ ముగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన సమాజానికి ఆర్థిక, సామాజిక సమస్యలను పరిష్కరించేందుకు ధర్తీ ఆబ భగవాన్ బిర్సా ముండా చేసిన అచంచల కృషి గిరిజనుల కోసం గర్వించదగ్గ చరిత్రగా నిలిచిందని అన్నారు .తన 25 ఏళ్ల చిన్న వయసులోనే భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎనలేని ప్రభావం చూపారని అన్నారు..అంతే కాకుండా, తన నాయకత్వంలో సాగిన ఉల్గులాన్ ఉద్యమం గిరిజనులకు స్వీయ ఆత్మగౌరవాన్ని చాటిందని అన్నారు. గిరిజన ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు దర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ పథకం కాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు.గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి విస్తృత ప్రచారం చేయాలనీ తెలిపారు ఈ కార్యక్రమం లో అదనపుకలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి అఖిలేష్‌రెడ్డి, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బగలాముఖి శక్తిపీఠంలో కార్తీక శోభ

పూజలు నిర్వహిస్తున్న అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వరశర్మ

శివ్వంపేట, నవంబర్ 15 (ప్రభాత వార్త): మండల కేంద్రమైన శివ్వంపేట బగలాముఖి శక్తిపీఠంలో కార్తీకపౌర్ణమి పురస్కరించుకొని అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో బగలాముఖి అమ్మ వారికి మహామంత్ర హవనము, హోమం, మంగళహారతి, అభిషేకం, ప్రత్యేకపూజ కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రమైన శివ్వం పేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఉదండాపూర్ శంకర్ గౌడ్ జ్ఞాపకార్థం ఆయన భార్య పద్మ కుమారుడు, కూతురు 10లక్షల రూపాయలతో ఆలయ ప్రవేశానికి రెండుద్వారాలు నిర్మించగా శుక్రవారం ప్రారంభించారు. కార్తీకపౌర్ణమి పురస్కరించుకొని అమ్మవారిని దర్శించుకునేందుకు హైదరా బాద్ నుంచి పలుజిల్లాల నుండి అధికసంఖ్యలో హాజరై మొక్కులు చెల్లిం చుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థలదాత పబ్బా రమేష్‌గుప్తా, మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పద్మావెంకటేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పదవ వార్డులో హెల్ప్‌లైన్ డెస్క్ ఏర్పాటు

నర్సాపూర్ నవంబర్ 15. ప్రభాతవార్త: నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 10వార్డు శ్రీరామ్‌నగర్ కాలనీలో హెల్ప్‌లైన్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ హెల్ప్‌లైన్ డెస్క్‌ను 10వార్డు కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్, 11వ వార్డు కౌన్సిలర్ గోడ రాజేందర్‌ల అధ్వర్యంలో స్వయంగా ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు వార్డులోని ప్రజలకు, ఇతర ప్రజలకు ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తెచ్చినట్లైతే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఏ సహాయం కావాలన్నా మా హెల్ప్‌డెస్క్ ఫోన్ నెంబర్ 9618080342 కు పోన్‌కాల్ చేస్తే పరిష్కారం చేయగలమన్నారు. ఈమేరకు 10వార్డు, 11 వార్డు ప్రజలకు వివిధ గ్రామాల ప్రజలకు ప్రభుత్వసేవలు, ఫించన్‌లు, ప్రభుత్వపథకాల సేవలు అందించేందుకు కృషిచేస్తామన్నారు. ప్రభుత్వా నికి ప్రజలకు మధ్యవారథిగా ఉండి ఉచిత సేవలు అందిస్తామని తెలి పారు. ఈ మేరకు కార్తీకపౌర్ణమి సందర్భంగా మల్లన్నస్వామి గుడి, శివాల యానికి, ఇతర ఆలయాలకు వెళ్ళేభక్తుల సౌకర్యం కోసం ఆటోను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అంతేగాక ఎవరైనా అనారోగ్యంగా ఉండి చేత కాకపోతే తమకు ఫోన్ చేస్తే ఆటోద్వారా వారిని ప్రభుత్వాసుపత్రికి గాని డంగోరియా ఆసుపత్రికి గాని తీసుకెళ్ళడం జరుగుతుందన్నారు. ముందు ముందు అంబులెన్స్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈమేరకు ప్రజానీకం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్‌లు బుచ్చేష్‌యాదవ్, గోడ రాజేందర్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ మిర్యాల చంద్రశేఖర్, బిజెపి నాయకులు బోర్‌వెట్ రాంరెడ్డి, ప్రభాకర్ సేటు పాల్గొన్నారు.

మారుమ్రోగిన అయ్యప్ప నామస్మరణం

ఆమనగల్లు, నవంబరు 15,ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ దేవాలయంలో శుక్రవారం అయ్యప్పనామస్వరణ మారుమ్రోగింది. కార్తిక పూర్ణమి పురష్కరించుకుని ఆమనగల్లు పట్టణానికి చెందిన స్వర్ణకారుల సంఘం ప్రతినిధి, అయ్యప్ప గురుస్వామి పోలోజు శ్రీనివాస్ సన్నిదానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలోఅయ్యప్పస్వామి మాలధారణ భక్తులు పూజలో పాల్గొన్నారు.అయ్యప్పస్వామికిప్రత్యేకపూజలుచేసిన తరువాత అన్నప్రసాద వితరణాన్ని పోలోజు శ్రీనివాస్ చేపట్టారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకుసాగిన అయ్యప్ప గీతాలు,కీర్తనలు,భజనలతో పరిసం ప్రాంతాలు మారుమ్రోగిపోయాయి.

బిజెపితోనే దేశ భద్రత, ప్రగతి

బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదరావు ఎన్నికలనిర్వహణ అధికారి మిట్ట పరమేశ్వర్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్‌రావు

కుల్కచర్ల, నవంబరు 15, ప్రభాతవార్త : బిజెపి తోనే దేశ ప్రగతి భద్రత సాధ్యమని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాదరావు, ఎన్నికల నిర్వహణ అధికారి మిట్ట పరమేశ్వర్ రెడ్డి అన్నారు.శుక్రవారంకుల్కచర్ల మండలకేంద్రంలోని బిజెపికార్యాలయంలో భారతీయ జనతాపార్టీ సంస్థాగత ఎన్నికల నిర్వ హణలో భాగంగా కులకచర్ల మండల అధ్యక్షుడు జెమిని సూర్యకాంత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిలు గావారు పాల్గొని మాట్లాడుతూ.ప్రజలు పెద్ద ఎత్తున బీజేపీ సభ్యత్వం తీసుకోనే విధంగా కృషివేయాలని అన్నారు. దేశప్రధాని మోదీకి మద్దతుగా నిలవాలని, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని కోరారు.

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీగా గెలవాలంటే పార్లమెంటుఎన్నికల్లో ఏ విధంగా అయితే ముందుండి కష్టపడివనిచేసి కులకచర్ల మండలములో మెజార్టీతీసుకొచ్చినారో అదేవిధంగా ప్రతి ఒక్కరు కష్టపడి స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలని అన్నారు. ప్రజలుకు సభ్యత్వం గురుంచి చెప్పగానే స్వచ్ఛందంగా బీజేపీ సభ్యత్వన్ని స్వీకరిస్తున్నారని అదేవిధంగా ఇప్పటివరకు వంద సభ్యత్వం పూర్తిచేయని క్రియాశీల నాయకులు బూతులలో ఈనెల 22 తేదీ వరకు సభ్యత్వం అయ్యే విధంగా ప్రతి ఒక్కరు ముందుండి తోడ్పాటు ం అందించాలన్నారు. కార్యక్రమంలో దిశ నిర్వహణ కమిటీమెంబర్ గా నియ మితులైన డాక్టర్ జానకి రామ్, టెలికాం అడ్వైజరీ బోర్డు మెంబర్‌గా నియమితులైన ఘన పూర్ వెంకట య్యగౌడ్ కార్యకర్తల సమక్షంలో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో మహిళ మోర్చ జిల్లా ఉపాధ్యక్షు రాలు మాజీ సర్పంచ్ సౌమ్య వెంకట రామిరెడ్డి, పరిగి అసెంబ్లీ సభ్యత్వ ఇంచార్జి శంకర్ నాయక్, గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శిలు సిహెచ్ హనుమంతు,గుడాలవెంకటేష్,మాసయ్య, రమేష్, మహేష్ నాయక్, పెరమళ్ళ వెంకటేష్, చలివేంద్రం మహేష్,బిజ్జరం రామ చంద్రయ్య, కొండ ఆంజనేయులు, వీరాపూర్ వెంకటయ్య, మిద్దెహ ంమంతు,మదన్,శగంటి నర్సింలు, ఏదుల సంతోష్ గౌడ్, గాదెమల్లేష్, పాండు,కృష్ణయ్య, బాయికాడి వెంకటేష్, మోహన్ నాయక్ ,జోగ ంరామచంద్రయ్య,

కడ్మూరు గ్రామంలో శివాలయ వార్షికోత్సవాలు

పూడూరు, నవంబరు 15, ప్రభాతవార్త : పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామంలో ఈ నెల 17వ తేది ఆదివారం నుండి 19వతేది మంగళవారం వరకుజరిగే శ్రీ శివాలయం 20వ వారికోత్సవ (జాతర) కార్యక్రమాలకు ఆలయం (గుడి) ముస్తాబయ్యింది.ఈ నెల 17వ తేది ఆదివారం ఉదయం 10 గంటలకు వేదమూర్తులు మహేశ్వరుల అద్వర్యంలో స్వామివారి రుద్రాభిషేకం,సాయంత్రం 4గంటలకు కుంకుమార్చన కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

రాత్రి వివిద గ్రామాలభజన మండలీలచే భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లువివరించారు.18వ తేదీసోమవారంరోజుఉదయం 6గంటలకు కుంభాభిషేకం,అఖండనమ:శివాయ నామస్మరణ,ఉదయం 10 గంటలకు రాష్ట్రపతి అవార్డు గ్రహితయు మహేశ్వర్,పండితులు శివానందం అద్వర్యంలో సామూహిక యజ్ఞములు, మధ్యాహ్నం 2 గంటలకు భజన కార్యక్రమాలు, సాయంత్రం 6 గంటలకు కార్తీక దీపాలంకరణ,మరియు సాయంత్రం 7 గంటలకు సద్గురు శంకరమ్మ ఆశ్రమ బృందంచే భజన కార్యక్రమాలు,రాత్రి 8 గంటలకు ఉపాధ్యాయులు చిన్నిక్రిష్ణ అద్వర్యంలో కడ్మూరు గ్రామ హైస్కూల్,ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు,రాత్రి 9 గంటలనుండి వివిద గ్రామాల భజన మండలీలచే భజన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు.19వ తేది మంగళవారం రోజు ఉదయం 6 గంటలకు స్వామివారి రథోత్సవం, అఖండ నమ:శివాయ నామస్మరణ,ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1గంటల వరకు శివపార్వతుల కళ్యాణం,సాయంత్రం 6గంటలకు పల్లకిసేవ,రాత్రి భజనకార్యక్రమాలు నిర్వహిస్

ప్రగతి చక్రం అవార్డులు అందిస్తున్న ఆర్టీసి అధికారులు

ఘనంగా ప్రగతి చక్రం అవార్డుల ప్రదానోత్సవం

గజ్వేల్ టౌన్, నవంబరు 15, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రోడు రవాణా సంస్థ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ డిపోలో శుక్రవారం ఆదర్శ ఉద్యోగులకు ప్రగతి చక్రం అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. మెదక్ రీజినల్ మేనేజర్ ఎస్తేర్ ప్రభులత, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ట్రాఫిక్ సీఐ మురళి పాల్గొని కండక్టర్, డ్రైవర్లు, మెకానిక్, ఎడిసిల శ్రమను కొనియాడారు. అనంతరం ప్రతిభకనబర్చినవారికి ప్రశంస పత్రాలను అందజేసి సత్కరించారు. అనంతరం శబరిమల స్పెషల్ బుకింగ్ సంబంధించిన బ్రోచర్స్, కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ పావన్, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ బాబునాయక్, ఎంఎఫ్ జమీల్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల అనుమతి లేకుండా ఫార్మ కంపెనీ ఏర్పాటు సరికాదు : బిఆర్ఎస్



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

చిన్నకోడూరు, నవంబరు 15, ప్రభాతవార్త : రైతుల అనుమతి లేకుండా ఫార్మ కంపెనీ పెట్టడం సరికాదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, నాయకులు జంగిటి శ్రీనివాస్, కీసన పాపయ్య అన్నారు. చిన్నకోడూరులో శుక్రవారం వారు మాట్లాడుతూ,లగచర్ల కలెక్టర్ అభిప్రాయ సేకరణలో అన్ని పార్టీలకు చెందిన రైతు నాయకులు ఉన్నారని కానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులపైన, రైతులపైన అక్రమ కేసులు పెట్టి జైలులో పెట్టించడం సరికాదని మండిపడ్డారు. సొంత అల్లుని స్వలాభం కోసం ఫార్మా కంపెనీ తీసుకొచ్చి రైతులను ఇబ్బందులకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బలవంతంగా రైతుల నుంచి భూములు తీసుకోవద్దన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయడం చేతగాక బిఆర్ఎస్ ను టార్గెట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం భయపడితే భయపడానికి ఇక్కడ ఎవరు లేరని కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు ఉద్యమం నుంచి వచ్చిన నాయకులని గుర్తుచేశారు. రైతులను,ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులు చూస్తూ ఊరుకోరన్నారు.

భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి

అల్లాదుర్గం, నవంబరు 15, ప్రభాతవార్త: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గడిపెద్దాపూర్, ముస్లాపూర చిల్వర్, మాందాపూర్, చేవెళ్ల, బహిరందిబ్బ వెంకటరావుపేట, రెడ్డిపల్లి, రాంపూర్ తదితర గ్రామాల్లోని ఆలయాలకు భక్తులు చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివాలయాలు, విష్ణుదేవాలయాల్లో ఉసిరి దీపాలు, పిండి ప్రమిదలతో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అల్లాదుర్గంలోని శివాలయం, భక్త మార్కండేయ దేవాలయం, వీరభద్రుడని ఆలయం, వెంకటేశ్వర దేవాలయాలు భక్తులతో కిటకిట లాడాయి.

చర్చలు సఫలం-సమ్మె విరమణ

కార్మికులతో చర్చలు జరుపుతున్న కమిషనర్ ఉమామహేశ్వరరావు

జహీరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త: మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు పెండింగ్ బిల్లుల కోసం చేస్తున్న సమ్మె కమిషనర్‌తో చర్చలు సఫలం కావడంతో కార్మికులు సమ్మెకు విరామం పలికారు. సమ్మె చేస్తున్న కార్మికులతో మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి స్పష్టమైన హామి చేయడంతో (చెక్కుపై సంతకాలు చేసి ఇవ్వడంతో) సమ్మెను విరమించామని సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, యూనియన్ నాయకులు కామయ్య, యశోదమ్మ, పుణెమ్మ, సంజీవ్, మోహన్, నరేష్, గుండు తదతరులు పాల్గొన్నారు.

డిపోను లాభాల బాటలో నడిపించాలి : డిఎం

ఉద్యోగులకు అవార్డులు అందిస్తున్న డిఎం

హుస్నాబాద్ రూరల్, నవంబరు 15, ప్రభాతవార్త : హుస్నాబాద్ డిపోను లాభాల బాటలో నడిపించేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలని డిఎం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారంరోజు డిపోలో విధినిర్వహణలో ప్రతిభ చాటి బెస్ట్ పికె,బెస్ట్ కెఎంపిల్ సాధించిన డ్రైవర్లు, కండక్టర్లకు ప్రగతి చక్ర వార్డులతో పాటు నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ డిపోను మరింత లాభాలలోకి నడిపించాలన్నారు.కార్యక్రమంలో డిపో సూపర్‌వైజర్ మురళీ,మెకానికల్ సూపరిండెంట్ శ్రీధర్, ట్రాఫిక్ సూపర్‌వైజర్ మురళి శ్రీధర్, అకౌంట్స్ లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో కార్తీక మాసం పూజలు

గజ్వేల్ టౌన్, నవంబరు 15, ప్రభాతవార్త: గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌లో శుక్రవారం కార్తీకమాసం సందర్భంగా అలయాలకు భక్తులు పొట్టెత్తారు. గజ్వేల్ పట్టణంలోని శ్రీఅన్నపూర్ణ విశ్వేశ్వర అలయంలో స్వామివారిని దర్శించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ శివకేశవులకు ఇష్టమైన మాసం కార్తీక మాసం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జగ్గయ్యగారి శ్రీనివాస్, లయన్ నేతి శ్రీనివాస్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు

నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులోకి డయాలసిస్ సేవలు

కిడ్నీ బాధితులకు తగ్గిన వ్యయప్రయాసలు... 24 గంటలు సేవలందించనున్న ఆసుపత్రి.. పేర్లను నమోదు చేసుకుంటున్న రోగులు

నర్సాపూర్, నవంబరు 14, ప్రభాతవార్త: నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కిడ్నీ రోగులకు డయాలసిస్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఈ నెల 4న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ డయాలసిస్ సెంటర్‌ను ప్రారంబించారు. ఆసుపత్రిలోని మొదటి అంతస్తులో డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి రూ. 80 లక్షల వ్యయం కాగా, 5 పడకలతో 24 గంటల పాటు రోగులకు సేవలందించడానికి ముగ్గురు టెక్నీషియన్‌లు, ఇద్దరు స్టాఫ్ నర్సులను నియమించారు. ఇప్పటివరకు 18 మంది కిడ్నీ రోగులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఒక్కో రోగికి వారంలో మూడుసార్లు డయాలసిస్ చేయవల్సి ఉంటుంది. నర్సాపూర్ నియోజకవర్గంలో వంద మందికి పైగా కిడ్నీ రోగులున్నారు. ఈ రోగులు నెలలో రెండు నుండి మూడుసార్లు డయాలసిస్ కోసం దూర ప్రాంతాలైన సంగారెడ్డి, మెదక్, హైదరాబాద్‌లో చేసుకుంటూ అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇందుకు వారికి సుమారు రూ. 8 వేల నుండి రూ. 10 వేల వరకు ఖర్చు అవుతుంది. డయాలసిస్ సెంటర్ నర్సాపూర్‌లో ఏర్పాటు కావడంతో కిడ్నీ రోగులకు వ్యయప్రయాసాలు తగ్గనున్నాయి. ప్రతి రోజు పది మంది రోగులకు డయాలసిస్ చేసేవిధంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. రోగుల సంఖ్యను బట్టి మరిన్ని సేవలు అందించనున్నారు. నర్సాపూర్‌తో పాటు శివ్వంపేట, కౌడిపల్లి, కొల్చారం, వెల్దుర్తి తదితర మండలాల కిడ్నీ బాధితులకు నర్సాపూర్ ఆసుపత్రిలోని డయాలసిసి సెంటర్ ఎంతో ఉపయోగపడుతుంది. నర్సాపూర్‌లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కావడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కిడ్నీ బాధితుల కోసం ఏర్పాటుచేసిన డయాలసిస్ సెంటర్‌లోని బెడ్‌లు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులందరికి ఓటు హక్కు కల్పించాలి

టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్‌కుమార్

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 15, ప్రభాతవార్త: ప్రతి పాఠశాలలో బోధనేతర సిబ్బందిని నియమించి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎస్‌జిటిలకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వై.అశోక్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం టిపిటిఎఫ్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం సంగారెడ్డిలోని ఉపాధ్యాయ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు నాగారం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్‌కుమార్ అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యయులకు ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. అందరికి సమాన విద్యను అందించేందుకు సరైన ప్రణాళికను అవలంభించాలని కోరారు. కులాల, మతాలకతీతంగా గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగారం శ్రీనివాస్, అనుముల రాంచందర్ మాట్లాడుతూ టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై.అశోక్‌కుమార్ ఉపాధ్యాయ యంఎల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి అంగీకరించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, లక్ష్మయ్య యాదవ్, సోమ శేఖర్, రాజారెడ్డి, నాగేశ్వర్ రావు, సునీతా ఖన్న, సుభాష్ బాబు, భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, నాజర్ పటేల్, బిచయ్య, ప్రశాంతి, జిల్లా కార్యదర్శులు మల్లికార్జున్, అశోక్ కుమార్, నర్సింలు, భవాని, బాబూరావు వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా కౌన్సిలర్లు హాజరయ్యారు.

మాట్లాడుతున్న అశోక్‌కుమార్

రోడ్డు పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

రోడ్డు పనులు ప్రారంభం

పటాన్‌చెరు, నవంబరు 15, ప్రభాతవార్త: జిన్నారం మండలంలోని మాదారం గ్రామంలో రోడ్డు పనులను ఆర్ అండ్ బి డీఈ రామకృష్ణ,ఏఈ చంద్రశేఖర్‌లు ప్రారంభించారు. గత కొన్ని రోజుల నుండి కంకర క్రషర్ల వల్ల మాదారంనుండి రింగ్ రోడ్డు వరకు రోడ్డు ధ్వంసమైన విషయం అందరికీ తెలిసిందే సమస్య పరిష్కారం కోసం మాదారం మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్, ఖ తీ అధికారులతో కలసి క్రషర్ల యజమానులతో చర్చించి రోడ్డుకు కావలసిన నిధులను సేకరించి శుక్రవారం రోజు మాదారం నుండి రింగ్ రోడ్ వరకు రోడ్డు పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గణేష్, మాజీ ఉప సర్పంచ్ మల్లేష్, సుధాకర్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, నరసింహ గౌడ్ రామకృష్ణ గౌడ్, శంకర్, బలరాం ముదిరాజ్, పాండు యాదవ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల్లో కార్తీక శోభ...

-లక్ష దీపాల వెలుగుల్లో ఏడుపాయల

పాపన్నపేట, నవంబరు 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం కార్తీక పౌర్ణమిని పురష్కరించుకుని కార్తీక దీపాలతో జిగేలుమంది. ఆలయంలో అమ్మవారి అలంకరణతో భక్తులు తన్మయం చెందారు. ఆలయరలో లక్ష దీపాలు వెలిగించి కార్తీక పౌర్ణమిని పసందుగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈఓ చంద్రశేఖర్ జ్యోతి వెలిగించి దీపోత్సవానికి అంకురార్పణ చేశారు. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకుని దీపాలు వెలిగించారు. ఆలయం ముందు చండీ హోమం నిర్వహించగా కూకట్‌పల్లికి చెందిన భక్తులు ఉమేష్‌గౌడ్ హోమం నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు.

వైభవంగా అమ్మవారి పల్లకి సేవ...

ఏడుపాయల క్షేత్రంలో ప్రతి పౌర్ణమిని పురష్కరించుకుని పల్లకి సేవ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురష్కరించుకుని ఆలయం నుంచి అందంగా అలంకరించిన పల్లకి సేవ రాజగోపురం గుండా శివాలం మీదుగా అమ్మవారిని స్మరిస్తూ పల్లకి శోభాయాత్రను నిర్వహించారు.

పచ్చని చెట్లకు నిప్పు

చిన్నశంకరంపేట, నవంబరు 15, ప్రభాతవార్త: చెట్లు లేకపోతే మనిషి మనుగడ లేదనే విషయం అందరికీ తెలిసిందే. అయినా కొందరు బాధ్యత మరిచి పచ్చని చెట్లకు నిప్పు పెడుతున్నారు. మండల పరిధి ఖాజాపూర్ వద్ద శాలిపేట-రామాయంపేటకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న మొక్కల ఆకులు ఎండిపోయి కిందపడి ఉండగా, ఆకులను ఓ మహిళా చెట్టు కిందే ఉంచి మంట పెట్టింది. దీంతో ఆ వేడికి పచ్చని చెట్లు సైతం కాలిపోయాయి. గ్రామస్తులు వద్దని వారించినప్పటికీ ఆ మహిళా వినకుండా తన ఇష్టానుసారంగా ఎండిన ఆకులను నిప్పు పెట్టిందని వారు తెలిపారు. అధికారులు సైతం చెత్తను తొలగించి నీటిని పట్టాలని నిర్ణయించుకున్నప్పటికి ఆ మహిళ మాత్రం వినలేదని గ్రామస్తులు తెలిపారు. ఎండిన ఆకులను తగలపెట్టి పచ్చని చెట్లకు నష్టం చేసిందని గ్రామస్తులు ఆమె పై మండి పడుతున్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

రామాయంపేట మున్సిపాలిటీ, నవంబరు 15, ప్రభాతవార్త : రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ముద్రబోయిన మల్లేశం(48) గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చేపలు పట్టుకొని జీవించే మల్లేశం చేపలు పట్టుకునే చెరువులో నష్టం రావటం వల్ల అప్పులు కావడం వలన, జీవితం పై విరక్తి చెంది గురువారం రాత్రి ఇంట్లోనుండి వెళ్లి గ్రామ శివారులోని చెట్టుకు లుంగీతో ఉరేసుకొని ఆత్మహ్య చేసుకునట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అనుమతులు లేకుండా నల్లమట్టి తరలింపు

హత్నూర నవంబరు 15, ప్రభాతవార్త: మండలంలోని సికింద్లాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్నా ఇటుక బట్టీలకు, అనుమతులు లేకుండా నల్లమట్టి రవాణ జరుగుతుందని, సంబందిత అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నల్లమట్టి ఇటుకబట్టీలకు తరలించేందుకు, సంబంధిత శాఖల అదికారుల అనుమతులు తీసుకోవాల్సి ఉండగా,ఇక్కడి ఇటుకబట్టీల నిర్వాహకులు అవేవి పట్టించుకోకుండా, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.ఇప్పటికే తరలించిన నల్లమట్టిని స్టాక్ చేశారని అన్నారు.అనుమతులు లేకుండా మట్టితరలిస్తున్న వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోని,అనమతులులేకుండా నిల్వచేసిన మట్టిని సీజ్‌చేయాలని స్థానికులు కోరుతున్నారు.ఈవిషయమై హత్నూర తహసిల్దార్ ఫర్వీన్‌షేక్, ఎస్ఐ సుభాష్‌లను వివరణ కోరగా నల్లమట్టి తరలింపు విషయం తమదృష్టికి వచ్చిందని,నిర్వాహకులకు పిలిపించి మందలించడం జరిగిందని,ఇకముందు అనుమతులులేకుండా నల్లమట్టి తరలించబోమని హమీ ఇచ్చారని అన్నారు.

నిల్వ చేసిన నల్లమట్టి

మాట్లాడుతున్న స్కాట్‌లాండ్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ రంజన్

వాతావరణ మార్పులతో బహుముఖ సవాళ్లు

స్కాట్‌లాండ్ ప్రొఫెసర్ రాహుల్ రంజన్

పటాన్‌చెరు, నవంబరు 15, ప్రభాతవార్త: వాతావరణ మార్పుల వల్ల బహుముఖ సవాళ్లను ఎదుర్కొంటున్నామని స్కాట్‌లాండ్‌లోని ఎడిన్‌బర్గ్ విశ్వవిద్యాలయం పర్యావరణ, వాతావరణ న్యాయవిభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్‌రంజన్ అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లో చిక్కుబడ్డ సంక్షోభం: హిమాలయాల్లో పర్యావరణ విధ్వంసం, న్యాయం అనే అంశంపై శుక్రవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. వాతావరణ మార్పు, విపత్తుల సాంద్రత, తీవ్రతపై, ముఖ్యంగా ఉత్తరాఖండ్ ప్రాంతంలో సంభవిస్తున్న పరిణామాలపై ఆయన దృష్టి సారించారు. దీనికి గల సాంకేతిక పరిష్కారాలను పదే పదే ప్రస్తావిస్తూనే, ఈ సంక్షోభాల భావోద్వేగ, మానవ కోణాలను విస్మరించడాన్ని ఆయన తప్పు పట్టారు.డాక్టర్ రంజన్ తన వినూత్న పరిశోధన ద్వారా హిమాలయ ప్రాంతంలో వాతావరణ వైపరీత్యాల లోతైన చిక్కులను అర్థం చేసుకోవడానికి శోకంని ఒక ముఖ్యమైన అంశంగా పరిచయం చేశారు. వాతావరణ సంక్షోభం చుట్టూ మన కథనాలను రూపొందించడంలో మానవ బాధలను గుర్తించడం, ధృవీకరించడం చాలా అవసరమని ఆయన వాదించారు. వాతావరణ మార్పు ప్రభావిత కమ్యూనిటీలపై తీసుకునే భావోద్వేగ నష్టాన్ని బహిరంగంగా గుర్తించాలని సూచించారు.ఈ చర్చలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని, వాతావరణ విపత్తుల యొక్క మానవ కోణాలను అన్వేషించడానికి, వాతావరణ సంభాషణలో భావోద్వేగ కథనాలను ఏకీకృతం చేయాల్సిన ఆవశ్యకత గురించి తెలుసుకున్నారు.

ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

కొల్చారం, నవంబరు 15 ప్రభాతవార్త: మండలంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తులసి కోటలను పూలతో అలంకరించి పూజలు నిర్వహించారు. శివాలయాలు, వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు దీపారాధన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దీపాలను వెలిగించారు. మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలోని వీరభద్రాలయం, శివాలయం, రంగంపేటలోని సంగమేశ్వర ఆలయంలో, అలాగే మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.

ఉమ్మడి వెల్దుర్తి మండలంలో...

వెల్దుర్తి, నవంబరు 15 ప్రభాతవార్త: మండల కేంద్రమైన వెల్దుర్తితో పాటు మాసాయిపేట, మానెపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని మహిళలు దీపారాధనలు నిర్వహించారు. బస్వాపూర్ భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో తులసీ చెట్టు కింద మహిళలు ఉదయం నుండే 365 వత్తులతో దీపారాధన నిర్వహించారు. అనంతరం స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. కోరిన కోరికలు తీర్చే దేవుని పేరు గాంచిన భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని భక్తులు తమ కోరికలు తీర్చాలని వేడుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వాతావరణ మార్పులతో బహుముఖ సవాళ్లు

ఇష్టారాజ్యంగా గోవధశాలకు తరలుతున్న మూగజీవాలు

బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జి రవీందర్‌గౌడ్

హుస్నాబాద్ టౌన్, నవంబరు 15, ప్రభాతవార్త : పాలకుల నిర్లక్ష్యం.. అధికారుల పట్టింపులేని తనంతో హుస్నాబాద్ వార పశువుల సంత నుండి ప్రతీ శుక్రవారం పెద్దఎత్తున మూగజీవాలు గోవధశాలకు తరలుతున్నాయని బిఎస్పి నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పార్టీ నాయకులతో కలసి అంగడిలో పర్యటించారు. అంగట్లో నుండి పెద్ద ఎత్తున లేగదూడలు,ఎడ్లు,దున్నపోతులు గోవదశాలలకు తరలించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబందనల ప్రకారం నోరులేని జీవాలను గోవధకు తరలించాలంటే ముందుగా వెటర్నరీ డాక్టర్ ద్వార అనుమతులు తీసుకోవాలని కానీ అలాంటివి ఏవీ లేకుండా సాగుతున్న ఈ దాందాను మున్సిపల్ అధికారులు,నాయకులు చూస్తూ ఎందుకు ఊరుకుంటున్నారని ప్రశ్నించారు.గత కొద్ది రోజుల క్రితమే అంగట్లో వెటర్నరీ డాక్టర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల పేద,మద్య తరగతి రైతులు,ఆవులు, బర్రెలు,ఎడ్లు కొనుగోలు చేసి వ్యవసాయం చేసుకోలేకపోతున్నారన్నారు. ఇప్పటికైనా ఈ విషయంలో అధికారులు స్పందిచాలని లేకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల రాజు,సుధాకర్,శంకర్,హన్మంతుతో పాటు తదితరులు ఉన్నారు.

గోవదకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న మూగ జీవాలు

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR MEDAK AT: PATANCHERU. A.B.R.C.F No: 214 OF 2024

BETWEEN:
M/s. Shriram Chits (India) Private Limited., Sangareddy Branch, Rep by it's: Foreman/Manager cum GPA Holder
...DISPUTANT
AND
1. Mr.Anand Ramchandra, S/o. Ramchandra, Aged about 34 Years,R/o.H.No:17-4-29/2,New KEB Colony Opp:Sindol Kalian Mantap, Mannali Road, Bidar Mandal, Karnataka Distirct, PIN:585403, Occ:Assistant in Gulbarga Electricity Supply Company Limited at Bidar.
2. Mr.P.Nagnath,S/o.P.Basawanappa, Aged about 54 Years, R/o.H.No: KPTCL NO1,Chindri Road, Heque Colony,No: 110/11KVA Substation, Bidar Village,& (Mdl),Bidar District, PIN:585401, Occ: Senior Assistant (EI) O/o.Gulbarga Electricity Supply Company Limited at Bidar, Bidar District.
3. Mr.C.Prakash,S/o. Chandrappa, Aged about 46 Years,R/o.H.No: 181,Christion Gali,Benakan ali, Bidar Distict, PIN: 585402, Occ: Assistant,O/o. Gulbarga Electricity Supply Company Limit ed at Bidar
4. Mr.Raj Kumar,S/o.Sharanappa, Aged about 50 Years,R/o.H No:55, K E B Road: KPTCL Quarters Bidar,Near Raghavendra Temple, Bidar Village And Mandal Bidar District,PIN: 585401, Occ:Junior Assistant, O/o.Gulbarga Electricity Supply Company Limited at Bidar.
5. Mr.Digamber,S/o.Tippanna, Aged about 50 Years,R/o.H No:17, KEB Road,Behind Jyothi Colony K E B Quaters Bidar Dist,PIN: 585401, Occ:Senior Assistant ,O/o. Gulbarga Electricity Supply Company Limited at Bidar.
6. Mr.Naga Shetty,S/o. Shivaraj, Aged about 49 Years,R/o.HNo:9-5-572,Adarsh Colony Bidar Village & Mandal,Bidar District,PIN:585401,Occ:Assistant,O/o.G ulbarga Electricity Supply Company Limited at Bidar
...Opponents

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.4,88,750-00 (Four Lakh Eighty Eight Thousand Seven Hundred Fifty Only) and the same is posted to Date: 09-12-2024 for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, Sangareddy, AT: Patancheru, PIN:502285 at 12-00 P.M. if you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator, MEDAK,AT: Patancheru, PIN:502285 on that day the case will be disposed on its merits as exparte.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
G.Venkataramulu
Advoate
M/s.Shriram Chits (INDIA) PVT Ltd.
Sangareddy Branch

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATIOR MEDAK AT: PATANCHERU. A.B.R.C.F No: 213 OF 2024

BETWEEN:
M/s. Shriram Chits (India) Private Limited., Sangareddy Branch, Rep by it's: Foreman/Manager cum GPA Holder
...DISPUTANT
AND
1. Mr.K.Shiva Prasad Reddy,S/o. K.Sambi Reddy,Aged about 33 Years, R/o. H.No: 6-1-295, Ravi Complex S M L Colony, Sadashivapet, SangaReddy Distirct, PIN:502291, Telangana State, Occ: Bambu Bui EMP Code: 609184, O/o.M R F Limited at Ankepally Village, Sada shivapet Mandal,Medak District, Telangana State.
2.Mr.S.Raghavendra,S/o.S.Ravi Kumar, Aged about 33 Years,R/o.H.No:6-1-209, P S M L Colony,Sadashivapet, Sanga Reddy Distirct, PIN:502291, Occ:Assist Engineer,EMP Code: 1072793,O/o. Transmission Corporation Of Telangana Ltd at Gajwel, Telangana State.
3.Mr.T.Narsimulu,S/o.T.Sanganna,Aged about 34 Years,R/o.H.No:1-1, Mogiligu ndla Village, Marpally Mandal, Ranga Reddy Distict,PIN: 502345, Telangana State, Occ:LMC PREPAR EMP Code: 608663.O/o MRF Limited Ankenpally Village, Sadasivapet Mandal,Medak District.
4.Mr.U.Siddeshwar,S/o.U.Laxman,Aged about 34 Years,R/o.H No:1-16,Potpally, Algole Med ak District,PIN: 502318, Telangana State,Occ:F270 Banbu, EMP ID No:609172, O/o.MRF Limited at Ankenpally Village, Sadashivapet Man dal, Medak District, Telangana State.
5. Mr.S.Ambadas,S/o.S.Vittal Rao,Aged about 38 Years,R/o.HNo:1-74,Danvar, Raipally,Man oor,Medak District,PIN: 502269, Occ: LMC Tyrecu, EMP ID No:608689,O/o. MRF Limited at Ankenpally Village, Sadashivapet Mandal, Medak District, Telangana State.
6.Mr.Ch.Narsimulu,S/o.Ch.Shankar,Age d about 35 Years,R/o.H No:2-43/1, Digwal Village,& Mandal,Medak District, P

Main-IV(MDK) - NOV 15:Main-IV(MDK) - NOV 15.qxd 11/15/2024 8:27 AM Page 1

ఘనంగా కార్తీక దీపోత్సవం

కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపాలు వెలిగిస్తున్న భక్తులు

నిజాంపేట్, నవంబరు 15, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నిజాంపేట్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని కార్తీక దీపోత్సవ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని ఆలయాలు, ప్రధాన కూడళ్ల వద్ద దీపాలను వెలిగించి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధ్యాయులైన విద్యార్థులు

నిజాంపేట్, నవంబరు 15, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నిజాంపేట్‌లోని కె.మల్లారెడ్డి పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా దుస్తులు, వేషధారణలతో గ్రామం నుంచి పాఠశాలకు వస్తున్న తరుణంలో గ్రామస్థులు విద్యార్థులను ఆసక్తిగా తిలకించారు. పాఠశాలలో తమతోపాటు చదువుకుంటున్న విద్యార్థులకు ఉపాధ్యాయులైన విద్యార్థులు పాఠాలు బోధించారు. ఉపాధ్యాయులుగా ప్రతిభ చాటిన విద్యార్థులైన ఉపాధ్యాయులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిజాంపేట్‌లో కొనసాగుతున్న సర్వే

నిజాంపేట్, నవంబరు 15, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నిజాంపేట్‌లో సమగ్ర కుటుంబసర్వేను ఎన్యూమరేటర్లు నిర్వహిస్తున్నారు. గ్రామంలో ఈపాటికే పలు ఇండ్లలో సర్వేలు పూర్తయినట్లు ఎన్యూమరేటర్లు, కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గ్రామంలో కొనసాగుతున్న సర్వేకు గ్రామ కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, సిహెచ్ రామ్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ చాకలి అడివప్ప, సాయిలు తమవంతు సహకారం అందిస్తున్నట్లు ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు పేర్కొన్నారు.

చెరువుల్లోకి చేపపిల్లలు

చౌటకూరు నాయిని చెరువులో చేపపిల్లలను వదులుతున్న దృశ్యం

చౌటకూరు, నవంబరు 15, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో శుక్రవారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో 1 లక్ష 81వేల చేపపిల్లలను వదిలారు. మండల కేంద్రమైన చౌటకూరులో 30వేలు, కోమటి చెరువులో 35వేలు, పోసానిపల్లిలోని పెద్దచెరువులో 30వేలు, సుల్తాన్‌పూర్ పెద్దచెరువులో 30వేలు, కోర్పోలు మల్కా చెరువులో 19వేలు, పటేల్ చెరువులో 37వేల చేపపిల్లలను వదిలినట్లు మత్స్యశాఖ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం, ఫిషర్‌మెన్ కనకయ్యలు తెలిపారు. మత్స్యకారుల ఉపాధి కొరకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉచితంగా చేపపిల్లలను చెరువులు, కుంటల్లో వదులుతున్నట్లు వారు వివరించారు. కార్యక్రమంలో చౌటకూరు మత్స్య సహకార సంఘం అధ్యక్షులు గారెల నర్సింలు, నాయకులు సార రాములు, సార శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శివపార్వతుల కళ్యాణోత్సవం

శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ దంపతులు

చౌటకూరు, నవంబరు 15, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లోని శైవక్షేత్రాలు శుక్రవారం కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని శివనామస్మరణతో మారుమ్రోగాయి. ఆలయాలకు భక్తులు ఉదయమే పెద్దసంఖ్యలో చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు. కోర్పోలులోని శ్రీ మహాదేవాలయం, ముదిమాణిక్యంలోని శ్రీభోగేశ్వరాలయం, కోడూరులోని శ్రీఉమానాగలింగేశ్వర ఆలయం, శివంపేటలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయాలతో పాటు ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. మండల కేంద్రమైన చౌటకూరులో నిత్యపూజలందుకుంటున్న శ్రీఅన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర ఆలయంలో వేదబ్రాహ్మణులు మంత్రోచ్చాటనలతో శివపార్వతుల కళ్యాణోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది. ఆలయంలో స్వామివారికి అభిషేకం, నైవేద్యం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కళ్యాణోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొంగ్లూర్ జనార్ధన్, పార్కల రాంరెడ్డి, గాండ్ల శ్రీనివాస్, కట్కం సుధాకర్‌గౌడ్, కోమటి అశోక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దత్తగిరిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

దత్తగిరి ఆశ్రమంలో పూజలు చేస్తున్న మైనంపల్లి హన్మంతరావు

ఝరాసంగం, నవంబరు 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమాన్ని కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దర్శించుకున్నారు. ఆశ్రమానికి చేరుకున్న హన్మంతరావును ఆశ్రమ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆశ్రమంలో జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం, మహా మంగళహారతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమ ఆవరణలోని పంచవృక్షాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. హన్మంతరావుకు ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరిమహారాజ్ (అప్పగారు), సిద్ధేశ్వరస్వామిలు ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందించారు.

ఘనంగా బిర్సాముండా 150వ జయంతి వేడుకలు



విద్యార్థులతో కలిసి బిర్సాముండా చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎంపీ రఘునందన్‌రావు, కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 15 ప్రభాతవార్త: జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో శుక్రవారం ధర్తి ఆబా భగవాన్ బిర్సాముండా 150వ జయంతి వేడుకలను జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జన్ జాతీయ గౌరవ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ధర్తి ఆబా జనగ్రామ ఉత్కర్ష్ అభియాన్ సంకల్పం నుండి సత్వర ఆచరణ దిశగా రూ.6,900 కోట్ల పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. కేంద్ర ప్రభుత్వం 70శాతం నిధులతో, రాష్ట్ర ప్రభుత్వం 30శాతం నిధులతో దేశంలోని 26 రాష్ట్రాలు, 4 కేంద్రపాలిత ప్రాంతాలలో ఉన్న 700 పైగా గిరిజన తెగల ప్రజల అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పన, వసతులు చేపట్టాలని 79 వేల 156 కోట్లతో 63,843 గ్రామాల్లో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లాలో 10 మండలాలైన నర్సాపూర్, హవేలీ ఘనపూర్, రామాయంపేట, కౌడిపల్లి, నర్సాపూర్, పాపన్నపేట, టేక్మాల్, రేగోడు, మాసాయిపేట, శంకరంపేట(ఆర్)లను ఎంపిక చేశారు. ఆయా మండలాలలో మౌలిక వసతుల కల్పన కోసం గ్రామాలలో ఎంపిక చేసిన పనులకు నిధుల మంజూరి కోసం ప్రతిపాదనలు పంపించవలసి ఉంటుంది. ఈ సందర్భంగా మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, సంబంధిత గిరిజన సంక్షేమ అధికారులతో కలిసి బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం, గిరిజన బిడ్డల అభ్యున్నతి, ఆదివాసి హక్కుల కోసం సముచిత లక్ష్యం దిశగా పోరాడిన గొప్ప మహనీయుడు బిర్సా ముండా అని అన్నారు. నేటి బాలురే రేపటి పౌరులని, మీ తెగల భవిష్యత్తు బాగుండాలంటే విద్యార్థులకు బిర్సా ముండా చరిత్రను తెలియజేయాలన్నారు. భారత ప్రభుత్వం మీ తెగల సంక్షేమం కోసం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమపథకాలు గ్రామస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఆదివాసుల స్థితిగతులను మెరుగుపరచడానికి వివిధ పథకాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గూడాలు, తాండాలలో మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల విద్య కొరకు 1000 ఆశ్రమ గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదివాసీ సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచానికి తెలియజేయడం జరిగిందన్నారు. గ్రామపంచాయతీలో రోడ్లు నిర్మాణం జరిగిందని తెలిపారు.

శివనామస్మరణతో మారుమోగిన దేవాలయాలు



కార్తీకపౌర్ణమి సందర్భంగా పూజల్లో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

సంగారెడ్డి మున్సిపాలిటి, నవంబరు 15, ప్రభాతవార్త: కార్తీకపౌర్ణమి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లాలోని వివిధ మండలాలలో దేవాలయాలు శివనామస్మరణతో మారుమోగాయి. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లిలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి అలయం భక్తజన సంద్రమైంది. తెల్లవారు ఝామునుండే భక్తులు అలయానికి చేరుకొని శ్రీశివమహాదేవునికి భక్తిశ్రద్ధలతో అభిషేకాలు జరిపారు. మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీకదీపాలు వెలిగించారు. తాళ్ళపల్లి గ్రామంలోని శ్రీమల్లికార్జునస్వామి దేవాలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన నాయమూర్తి భవాని చంద్ర కుంటుంబ సమేతంగా దర్శించుకొని అభిషేకం చేసి, పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా, ఇతర దేవాలయాలలో కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అభిషేకాలు చేశారు.

రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దు

-మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి

రైతులతో మాట్లాడుతున్న సిఐ రాజశేఖర్ రెడ్డి

కొల్చారం, నవంబర్ 15 ప్రభాతవార్త: రోడ్లపై ధాన్యం ఆరబోసేటప్పుడు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నల్ల టార్పాలిన్‌లు, రాళ్లు అడ్డు పెట్టవద్దని, దానివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్‌లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి సందర్శించారు. రైతులతో నేరుగా మాట్లాడారు. ధాన్యాన్ని ప్రధాన రహదారులపై ఆరబోయవద్దని, అలాగే నల్ల టార్పాలిన్‌లు, రాళ్లు అడ్డు పెట్టవద్దని రైతులకు సూచించారు. అనంతరం సిఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, పోలీస్‌శాఖ అధికారులను సంప్రతించాలని సూచించారు. రైతులు పోలీసు అధికారులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహమ్మద్ గౌస్ మియా, సొసైటీ చైర్మన్ నాగురి మనోహర్, రాజా గౌడ్, గ్యాస్ కృష్ణ, బండి శ్రీనివాస్, నింగోళ్ల చెన్నయ్య, రైతులు పాల్గొన్నారు.

మహా అన్నదాన కార్యక్రమం

అమీన్‌పూర్, నవంబర్ 15 ప్రభాతవార్త: అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ గుట్టపై శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ స్వయంగా భక్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందని, స్వామివారి ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందారం కుటుంబ సభ్యులు, భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా సిద్ధప్ప వరకవి గురుపూజోత్సవం

సిద్ధప్ప వరకవి ఆశ్రమంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కోహెడ, నవంబరు 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని గుండారెడ్డిపల్లిలో సిద్ధప్ప వరకవి ఆశ్రమంలో ఆశ్రమ బాధ్యులు అనంతవరం మాణిక్యలింగం ఆధ్వర్యంలో కార్తీకపౌర్ణమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సిద్ధప్ప వరకవి చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు కుంకుమ, తులసీపూజలు చేశారు.నగ్రామంలోని పోచమ్మ హనుమాన్ దేవాలయాల వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమంలో సిద్ధప్ప వరకవి విగ్రహం వద్ద ఆయన కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించి సిద్ధప్ప రచించిన గ్రంథాల్లోని పద్యాలు, పాటలను చదివారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు తరలి వచ్చి ఆశ్రమంలో భజనలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సిద్ధప్ప వరకవి ఆశ్రమాన్ని కళాపీఠం గా తీర్చిదిద్దాలని శిష్యులు కోరారు.

ఎరుకల వారిని ప్రభుత్వం ఆదుకోవాలి

వినతిపత్రం అందించి ట్రైబల్ నోడల్ ఆఫీసర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

సిద్ధిపేట అర్బన్, నవంబరు 15, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎరుకుల కులస్థులకు రాజకీయ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి అభివృద్ధికి తోడ్పడాలని టివైఎస్ జిల్లా అధ్యక్షులు కెమ్మసారం మురళి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ట్రైబల్ నోడల్ ఆఫీసర్ లక్ష్మీప్రసాద్‌ను కలిసి ఎరుకుల కులస్థుల సమస్యలపై వినతిపత్రాన్ని కులసభ్యులతో కలిసి అందజేసి మాట్లాడారు. ఎరుకుల కులస్థులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎరుకల కులస్థులకు కుల వృత్తి అంతరించకపోవడంతో ఎలాంటి జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని, జీవనోపాధి కల్పించి ఆదుకోవాలన్నారు. గత ప్రభుత్వం పందులు ఎంపవర్మెంట్ మంజూరు చేసినా కానీ ఇప్పటివరకు ఎలాంటి పనులు చేపట్టలేదన్నారు. జిల్లాలో 5 ఎకరాల స్థలం కేటాయించి పందుల ఫారంల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. అనంతరం ట్రైబల్ నోడల్ ఆఫీసర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏకలవ్య ఎరుకుల సంఘం ప్రతినిధులు కెమ్మసారం రాజేష్‌ఖన్నా, నాగరాజు, రవీందర్, నర్సింలు, లక్ష్మణ్, శ్రవణ్‌కుమార్, శ్రీనివాస్, భగవాన్, బాలకృష్ణ, బండి యాదగిరి, దేవరాయ ఎల్లం, బండి నర్సింలు, కనకయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత ఐక్యవేదిక అధ్యక్షులుగా మహంకాళి కృష్ణమూర్తి

పెద్ద శంకరంపేట, నవంబరు 15 ప్రభాతవార్త: పెద్ద శంకరంపేటకు చెందిన చేనేత సహకార సంఘం మాజీ చైర్మన్ మహంకాళి కృష్ణమూర్తిని మెదక్ జిల్లా చేనేత ఐక్యవేదిక అధ్యక్షులుగా నియమించారు. రాష్ట్ర చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు వీరమోహన్ కృష్ణమూర్తికి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా మహంకాళి కృష్ణమూర్తి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మెదక్ జిల్లా చైతన్య వేదిక అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు వీర మోహన్, పద్మశాలి మెదక్ జిల్లా సంఘం అధ్యక్షులు జయ రాములు, గుజ్జరి కనకరాజులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి కులస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి చైతన్యవేదిక ద్వారా తీసుకెళ్తానని కృష్ణమూర్తి అన్నారు.

నిద్రబోయిన నిఘా నేత్రాలు,పట్టించుకోని పోలీసులు

హత్నూర నవంబరు 15, ప్రభాతవార్త: దొంగలకు సింహస్వప్నంగా మారిన సిసి కెమేరాలు, నేటి అధునిక యుగంలో వాటి ప్రాధాన్యత గురించి ప్రతి ఒక్కరికి తెలుసు. వీటి ఉపయోగం అందరి కంటే పోలీసుశాఖకే ఎక్కువ ఉపయోగకరంగా మారింది. దొంగలు ఒక్కసారి సిసి కెమేరాలలో చిక్కితే, పోలీసుల నుండి తప్పించుకోవడం అంత సులువు కాదనే విషయం దొంగలకు కూడా తెలుసు. సిసి కెమేరాలు ఉన్నచోట దొంగతనం చేయడానికి, దొంగలు కూడా ఒకటికి వందసార్లు ఆలోచించే రోజులు ఇవి. ఒక్క సిసి కెమేరా వంద మంది పోలీసులతో సమానం అని, పోలీసు ఉన్నతాధికారులు కూడా, సమావేశాలలో ప్రస్తావిస్తుంటారు. సిసి కెమేరాల ప్రాముఖ్యత అలాంటిది. కాని హత్నూర పోలీసులకు అవేవీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని దౌల్తాబాద్‌లో, దాతల సహాయంతో సుమారు మూడు లక్షల రుపాయల వ్యయంతో, 15 కెమేరాలు సంవత్సరం క్రితం ఏర్పాటుచేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలోనే పెద్ద వ్యాపారకేంద్రంగా దౌల్తాబాద్ కొనసాగుతోంది. నిర్వహణ కరువవ్వడంతో ఒక్క కెమేరా కూడా పనిచేయడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వారంరోజుల క్రితం ఒక ఆటో దొంగతనం జరిగిందని, దీనిని పరిశీలించేందుకు ప్రయత్నించగా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిసి కెమేరాలు పనిచేయకపోవడంతో, ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటుచేసిన సిసి కెమేరాలపై ఆధారపడాల్సి వచ్చిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దాతలు ముందుకు వచ్చి ఏర్పాటుచేసినా, నిర్వహణ చేసుకోలేని స్థితిలో హత్నూర పోలీసు అధికారులు ఉన్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై హత్నూర ఎస్ఐ సుభాష్ మాట్లాడుతూ దౌల్తాబాద్‌లోని సిసి కెమేరాలు పనిచేయని మాట వాస్తవమేనని, వాటికి మరమ్మతులు చేయించామని, వైర్లు తెగి సమస్య తలెత్తుతుందన్నారు.

దౌల్తాబాద్‌లో పనిచేయని సిసికెమేరాలు

సిఎంకు చిత్రపటాన్ని బహూకరించిన విద్యార్థి

సిర్గాపూర్, నవంబరు 15, ప్రభాతవార్త: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని కడ్పల్ గ్రామానికి చెందిన ఏకనాథ్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి సిఎం చిత్రపటాన్ని (తను గీసింది) బహూకరించారు. చిత్రపటాన్ని అందుకున్న రేవంత్‌రెడ్డి కళ్లలో ఆనందం కానవచ్చిందని విద్యార్థి ఏక్‌నాథ్ ఆనందం వ్యక్తంచేశారు. తన చిత్రపటాన్ని అందుకున్న సిఎం రేవంత్‌రెడ్డి విద్యార్థి ఏక్‌నాథ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు ఉన్నారు.

కెటిఆర్‌కు స్వాగతం పలికిన కార్పొరేటర్ దంపతులు

మాజీమంత్రి కెటిఆర్‌కు స్వాగతం పలుకుతున్న కార్పొరేటర్ సింధూ దంపతులు

రామచంద్రాపురం, నవంబరు 15, ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామంలో కలెక్టర్, అధికారులపై దాడులు చేశారంటూ అరెస్టుచేసి కంది జైలులో రిమాండ్‌లో ఉంచిన రైతులను పరామర్శించేందుకు వెళుతున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును పటాన్‌చెరులో భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డిలు బిఆర్ఎస్ నాయకులతో కలిసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ రాములు గౌడ్, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటిసి బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వెంకటేష్ గౌడ్, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందిస్తున్న కాంగ్రెస్ నేతలు

జహీరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త: పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన సయ్యద్ సలీమోద్దిన్ అనారోగ్యానికి గురవడంతో మెరుగైన చికిత్స అందుకునేందుకు కాంగ్రెస్ నాయకులు 5 లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించి బాధిత కుటంబ సభ్యులకు శుక్రవారం అందచేశారు. కార్యక్రమంలో అల్లీపూర్ మాజీ ఎంపిటిసి సభ్యులు అశోక్, కాంగ్రెస్ నాయకులు శుక్లవర్ధన్‌రెడ్డి, రంజోల్ నరేష్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

కేతకి ఆలయంలో శివపార్వతుల కళ్యాణోత్సవ దృశ్యం

ఝరాసంగం, నవంబరు 15, ప్రభాతవార్త: మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీదేవి సమేతంగా కొలువుండి దక్షిణకాశీగా భక్తులచే నిత్య పూజలందుకుంటున్న శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి ఆలయంలో కార్తికపౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం పార్వతీపరమేశ్వరుల కళ్యాణోత్సవం అంగరంగవైభవంగా కొనసాగింది. ఆలయ అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తూ శివపార్వతుల కళ్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకున్న భక్తులు అమృతగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ప్రసాద వితరణ(అన్నదానం) చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శశిధర్, అర్చకులు ఎస్.బసయ్యస్వామి, అంజయ్యస్వామి, దిలీప్‌జోషి, జి.బసయ్యస్వామి, హరి మహారాజ్, వీర్ సంగయ్య స్వామి, నాగయ్య స్వామి, వీరేశంస్వామి, గురుస్వామి, సంతోష్‌స్వామి, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించండి

బిఆర్ఎస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డితో మాట్లాడుతున్న మంబాపూర్ గ్రామస్థులు

గుమ్మడిదల నవంబరు 15 ప్రభాతవార్త: విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని మంబాపూర్ గ్రామ ప్రజలు కోరారు. గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో విద్యార్థులకు కేవలం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల 5వ తరగతి వరకే ఉండడం, పై చదువుల కొరకు మండల కేంద్రమైన గుమ్మడిదలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లాల్సి ఉంటుంది. మంబాపూర్ గ్రామం నుండి గుమ్మడిదల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర దూరం విద్యార్థులు రావాల్సి ఉంటుంది. దీంతో విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు వచ్చి వెళ్ళేందుకు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మంబాపూర్ గ్రామ ప్రజాప్రతినిధులు, తాజా మాజీ సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్, మంబాపూర్ గ్రామ ప్రజలు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డిని ట్రస్టు కార్యాలయంలో కలిసి విద్యార్థుల పై చదువుల నిమిత్తం రవాణా సౌకర్యం లేక పిల్లలు పడుతున్న బాధను విన్నవించారు. తమగ్రామ విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పించాలని వారిని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన గోవర్ధన్ రెడ్డి త్వరలోనే విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా ఆటో రవాణా సౌకర్యాన్ని కల్పిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉప సర్పంచ్ దయానంద్, నాయకులు బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు చాకలి ప్రకాష్, దయానంద్, లక్ష్మణ్, రాజు, నాగరాజు, సాయి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

గుమ్మడిదల, నవంబర్ 15 ప్రభాతవార్త: గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి వీరభద్రనగర్ కాలనీలో చోటుచేసుకున్న తల్లీకొడుకుల మృతి పట్ల బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ